కృష్ణమ్మ పరవళ్ళు

- హంద్రీనీవా ద్వారా మండలంలోకి కృష్ణా జలాలు...
- రైతుల హారతి హరివిల్లు

2 లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 24 ఆగస్టు 2025 8 పేజీలు

జోహార్..జోహార్.. కామ్రేడ్ సురవరం

వామపక్ష ఉద్యమానికి , భారత దేశానికి తీరని లోటు

- సురవరం సుధాకర్ రెడ్డి మృతి బాధాకరం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు, శివారెడ్డి

విశాలాంధ్ర - గూడూరు : వామపక్ష ఉద్యమానికి, దేశానికి సురవరం సుధాకర్ రెడ్డి మృతి తీరని లోటు అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు , శివ రెడ్డి పేర్కొన్నారు. గూడూ రు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులతో కలిసి సురవరం సుధాకర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామానాయుడు , శివా రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల, ఆశాజ్యోతి సురవరం సుధాకర్ రెడ్డి అని కొనియాడారు. 1998, 2004 లోక్ సభ

2 లో

2 లో

ఆధ్యాత్మిక వారసత్వ సంరక్షణకు ప్రభుత్వ కసరత్తు

హాథిరాంజీ మఠం భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, తిరుపతి ఎమ్మెల్యే

మద్యం బార్‌లలో కొత్త పాలసీ

- 32 బార్లకు లాటరీ విధానంలో కేటాయింపులు
- దరఖాస్తుదారులు ఎటువంటి అపోహలు, ప్రలోభాలకు లోనుకావద్దు
- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పర్యవేక్షకులు నాగమల్లేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: ప్రొహిబిషన్ - ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025-28 సంవత్సరాల మద్యం బార్ల నిర్వహణకు కొత్త పాలసీని ప్రకటించింది. ఈ క్రమంలో తిరుపతి జిల్లాకు గాను మొత్తం 32 బార్లు లాటరీ విధానంలో కేటాయించనున్నారు. అధికారుల వివరాల ప్రకారం, అందులో 29 ఓపెన్ కేటగిరీ బార్లు, 3 రిజర్వ్ కేటగిరీ (గీతకుల కోసం) బార్లను కేటాయించనున్నారు. దరఖాస్తు చేసుకునే ప్రతి అభ్యర్థి రూ.5 లక్షల దరఖాస్తు రుసుము (రిఫండబుల్ కాదు)తో పాటు రూ.10 వేల ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ వెల్లడించిన ప్రకారం, నియమం 13(8)(సి) ప్రకారం కనీసం నాలుగు దరఖాస్తులు వచ్చినప్పుడే లాటరీ నిర్వహిస్తారు. నాలుగు కన్నా తక్కువ

2లో



రాష్ట్ర మహాసభల్లో కదంతొక్కిన తిరుపతి, చిత్తూరు జిల్లా సీపీఐ శ్రేణులు

ఒంగోలులో శనివారం సిపిఐ 28వ రాష్ట్ర మహాసభల సందర్భంగా జరిగిన మహా ప్రదర్శనలో భారీ ఎత్తున పాల్గొన్న తిరుపతి, చిత్తూరు జిల్లాల సిపిఐ శ్రేణులు

ఆర్పిఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా మధుసుదన్ రాయల్ ఎంపిక

విశాలాంధ్ర - పుంగనూరు: ఆర్పిఎఫ్ వ్యవస్థాపకులు రెడ్డి శేఖర్‌రాయల్ అధ్యక్ష తన శనివారం రోజున పుంగు నూరు పట్టణానికి చెందిన టిడిపి నాయకులు మధుసూదన్ రాయల్ ను ఆర్పిఎఫ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా నియమింప చేయడం జరిగింది. అదేవిధంగా రాయలసీమ లీగల్ అడ్వైజర్‌గా మనోహర్ రాయల్ ను నియమించడం జరిగింది అనేకమంది రాయల్స్ సభ్యులు కలిసి వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎంపికైన మధుసూదన్ రాయల్ మాట్లాడుతూ ఆర్‌పిఎఫ్ అనగా రాయల్ పీపుల్స్ ఫ్రంట్ అని అర్థం అన్నారు. ఆర్పిఎఫ్ అభివృద్ధి కొరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాయల్స్ ను ఒక తాటిపైకి తెచ్చి కృషి చేయడం జరుగుతుందన్నారు రాయల్స్ అభివృద్ధి జరిగినప్పుడే పేద వర్గాలకు అభివృద్ధి జరుగుతుందన్నారు రాయల్స్ లో ఉన్న పేద వర్గాల కొరకు సంక్షేమ కార్యక్రమాలు చేపడతామన్నారు నాపై నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞుడై ఉంటానని తెలియజేస్తున్నానన్నారు సమాజ సేవ కోసం ఆర్పిఎఫ్ ఎప్పుడు పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఎఫ్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర - పుంగనూరు: మున్సిపల్ మరియు మండల పరిధిలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకొనే కమిటీ సభ్యులతో స్థానిక మంజునాథ కళ్యాణమండపం నందు అర్బన్ సీఐ సుబ్బరాయుడు సంబంధిత అధికారులు హరి వారం రోజు సమావేశం కావడం జరిగింది ఈ సందర్భంగా సిఐ సుబ్బరాయుడు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఆదేశాల మేరకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారి కోసం జిల్లా వ్యాప్తంగా ఒక వెబ్సైట్ ప్రారంభం చేయడం జరిగిందని ఈ వెబ్సైట్ ద్వారా వినాయక విగ్రహం ఎక్కడ ఏర్పాటు చేస్తారు ఎంత ఎత్తు ఉంది ఎప్పుడు నిమజ్జనం చేస్తారు అనే అంశాలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు దరఖా స్తు చేసుకున్న వారికి విగ్రహ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చి పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామన్నారు దరఖాస్తు చేసుకోవడానికి ఎలాంటి రుసుము చెల్లించ వలసిన అవసరం లేదన్నారు. విగ్రహం ఏర్పాటు చేసేటప్పుడు విద్యుత్ తీగలు తగలకుండా విద్యుత్ అధికారుల అనుమతి పొంది ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఎవరు పాల పడకుండా జాగ్రత్త వహించాలన్నారు వినాయక విగ్రహం ఎదుట ప్రతిరోజు ఒక కార్యక్రమం ఏర్పాటు చేస్తారు కాబట్టి అవి పవిత్రంగా ఉండాలని మంచి కార్యక్రమాలు చేపట్టాలన్నారు డాన్స్ ప్రోగ్రామ్లకు ఎలాంటి అనుమతి ఇవ్వబడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ట్రాన్స్కో ఏడి శ్రీనివాసులు ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజుఎస్సైహరిప్రసాద్‌హిందూ జాగరణ సమితి సభ్యులు త్రిమూర్తి రెడ్డి పాల్గొన్నారు.

వినాయక చవితి విగ్రహం ఏర్పాటుకు పోలీసుల అనుమతి తప్పనిసరి

- పూతలపట్టు సీఐ కృష్ణమోహన్

విశాలాంధ్ర - పూతలపట్టు : వినాయక చవితి పండుగ సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో వీధుల్లో రోడ్ల పక్కన వినాయక స్వామి విగ్రహాలను పరిష్కరించుకునే ప్రతి ఒక్కరూ ముందుగానే పోలీసుల నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోని వలెను పూతలప టు కృష్ణమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. వినాయక స్వామి విగ్రహాలు ఏర్పాటు కోసం గ్రామస్తులు కమిటీ సభ్యులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు సమర్పించవలసి ఉంటుందని వాటిని పోలీసు శాఖ సమగ్రముగా పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారని ఆయన తెలిపారు. అనుమతి లేకుండా చవితి ప్రతిమలు ఏర్పాటు చేస్తే నిర్వాహకులపై చట్టపర మైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వారు హెచ్చరించారు. అలాగే వినాయక చవితి సందర్భంగా జరిగే ఉత్సవాల్లో శాంతి భద్రత పరిరక్షించడం నిర్వహకుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. డిజె సౌండ్స్ మైకులు అల్లర్లు లేదా గొడవలు జరిగితే ఆ గ్రామంలోని కమిటీ నిర్వాహలపైనేఉంటుందని ఆయన తెలిపారు. సామాజిక సమాఖ్య తను దెబ్బతీ యకుండా అందరూ కలిసి మెలిసి వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో శాంతి యువతంగాజరుపుకోవాలని పూతలపట్టుసీఐకృష్ణమోహన్‌ప్రజలకుగ్రామస్తులకు తెలిపారు.

చెట్లు నాటుదాం - ప్రకృతిని కాపాడుదాం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: పాఠశాల పరిశుభ్రతలో భాగంగా శనివారం మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వాణి, ఎకో క్లబ్ సమన్వయకర్త లక్ష్మయ్య ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో చెట్లు నాటుదాం ప్రకృతిని కాపాడుదాం, పచ్చని కానుగ చెట్లు నాటారు.స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా పాఠశాల పరిస రాలు పరిశుభ్రతతో పాటు పచ్చదనం పెంపు కోసం ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం యువశ్రీ మురళి, సురేష్ బాబు, నాదెండ్ల మురళి, దాసు, జగన్నాథం, మాధవీలత, సుజన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక చవితిని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి: సీఐ నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వినాయకచవితి పండుగను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రెండవ పట్టణ సీఐ నాగార్జు నరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ విగ్రహాలను ప్రజలకు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా మండపాన్ని నిర్మించుకో వాలని సూచిం చారు. మండపం, నిమజ్జనం రోజున రాజకీయ ప్రేరేపితప్రసంగాలు చేయకూడదన్నారు. భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని చెప్పారు. అదే విధంగా ఎలాంటి అశ్లీల నృత్యాలకు అనుమతి లేద న్నారు. పోలీసులు నిర్దేశించిన విధంగా 10.30గంటల వరకు సౌండ్ సిస్టంను వినియోగించుకొని తదుపరి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని తెలిపారు. సాంప్రదాయపద్ధంగా జరుపుకునే కార్యక్ర మాలను ముందుగా సమాచారం ఇవ్వాలన్నారు. మండపానికి అనుమ తులతో కూడిన విద్యుత్ కనెక్షన్‌ను తీసుకొని తగు లైటింగ్ ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. 5అడు గుల ఎత్తుకంటే ఎక్కువ ఎత్తు ఉన్న విగ్రహాలు ఉన్నా... మండపంలో విలు వైన వస్తువుల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రిపూట తప్పనిస రిగా ఒకరు లేదా ఇద్దరు వ్యక్తులు మండపం వద్ద ఉండాలన్నారు. ఊరేగి పంకు అనుమ తులు ఉన్న వాహనాలను మాత్రమే వినియోగిం చాల న్నారు. ఆసమ యంలో డ్రైవర్ కానీ, ఇతర వ్యక్తులు మత్తు పదార్థాలు తీసుకోకూ డదన్నారు. నిమజ్జన సమయంలో చిన్నపిల్లలు నీటిలోనికి వెళ్లకు ండా తగు జాగ్రత్తలు తీసు కుంటూ పోలీసు నిబంధ నలను పాటించాలన్నారు. మండపం. నిమ జ్జన ఉత్సవంలో బాణ సంచా కాల్చ కూడద న్నారు. పోలీసు వారు ట్రాఫిక్ ఇతర సమస్యల నేప థ్యంలో నిర్దేశిం చిన మార్గంలో మాత్రమే ఉత్సవాన్ని నిర్వహిం చవలెను. రూటు మార్చి వెళ్ళుట ద్వారా ప్రజలకు అసౌకర్యం కలిగిం చినచో చట్టపరమైన చర్యలకు బాధ్యులవుతారని చెప్పారు. ఈ నిబంధ నలను నిర్వాహకులు ఖచ్చితంగా పాటించాల న్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర ఆరోగ్యాంధ్ర

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం తీర్థం పిహెచ్సి హాస్పిటల్ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ఆరోగ్యంధ్ర కార్యక్ర మాన్ని తీర్థం పిహెచ్సి డాక్టర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్కూలు విద్యార్థులు మరియు ఆరోగ్య సిబ్బందిచే గ్రామం పురవీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, బయట చిరుతిళ్ళు తినరాదు, ఆయా సీజన్లలో సంబంధించిన పండ్లను తినాలి, దోమల నుండి వచ్చు మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్య, వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలి, హ్యాండ్ వాష్ చేయాలి,వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలి అంటూ నినాదాలు చేయడం జరిగినది. ఈ కార్యక్ర మంలో జడ్పీ హైస్కూల్ విద్యార్థులు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ కాంతమ్మ ఎం ఎల్ హెచ్ పి సునంద ఉపాధ్యాయులు మధుసూదన్ రావు ముకుంద ఆశా వర్కర్ శాంతమ్మ పాల్గొన్నారు.

పంచలింగాల ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని పుదిపట్ల గ్రామంలో వెలసియున్న పంచలింగాల ఆలయం నందు శనివారం వైయస్సార్ పార్టీ సర్పంచ్ హార తి రెడ్డప్ప రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి నిర్దోషిగా రావా లని పూజలు నిర్వహించారు ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన నిర్దోషిగా బెయి ల్ మీద బయటకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దామోదర్ రాజు వైఎస్ఆర్సిపి పార్టీ మండల అధ్యక్షులు కొండా మరి నాగ భూషణం రెడ్డి సర్పంచుల అధ్యక్షులు కృష్ణారెడ్డి పుదిపట్ల భరత్ రెడ్డి మోహ న్ రెడ్డి మిద్దింటి శంకర్ నారాయణ తాటిపేరి రంగా శ్రీనివాసులు రాజారెడ్డి బ్రహ్మానంద అంజిరెడ్డి రాజన్న కడియాల మోహన్ నున్న భాస్కర బాబు చిట్టె రెడ్డిపల్లి కృష్ణప్ప దుర్గ సముద్రం చెంగారెడ్డి బుటకపల్లి ప్రభాకర్ రెడ్డి గడ్డం వారి పల్లి సర్పంచ్ భాగ్యవతి ఎంపీటీసీ శ్రీరాములు తెల్లనేలపల్లి రెడ్డప్ప రెడ్డి దిగుపల్లి సర్పంచ్ సోనీ వెంకటరెడ్డి కగితి సర్పంచ్ షంషీర్ శాదిక్ భాషా అక అంకు తోటపల్లి రాం నారాయణరెడ్డి రాజారెడ్డి శ్రీదేవి మండలంలోని వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్యం : ఎంపీడీవో

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరం ఎంపీడీవో కార్యాల య ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో టీ చంద్రమౌళి ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పరిసరాలను పరిశుభ్రంగా నిర్వహించారు. ప్రతి మూడవశనివారం ప్రతి పంచాయతీ పరిధిలోనే గ్రామాలలో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. హాయ్ ఆ పంచాయతీల్లో గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో పరిసరాలు శుభ్రంగా ఉంటే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఇది ప్రతి ఒక్కరి బాధ్యతగా చేపట్టాలన్నారు. అనం తరం ప్రతిజ్ఞ పంచాయతీ కార్మికు లు, ఎంపీడీవో సిబ్బంది, చేప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బీబీ మధు సూదన్, ఈవో జి.నాగరత్నమ్మ, ఏపీవో కిరణ్, ఏపీఎం కవిత, ఎంపీడీవో సిబ్బంది పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రాజనాల బండలో ప్రమాణ జోరు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని సత్య ప్రమాణాలు పేరు గాంచిన రాజనాల బండలో శనివారం దుర్గ సముద్రం పంచాయతీ డి.రాజులూరి గ్రామానికి చెందిన శ్యామలమ్మ కుమారుడు మాధవ కష్టపడి సంపాదించి 50 గ్రాములు బంగారు 500 గ్రాముల వెండి కూడా పెట్టుకున్నారు కూలిపని చేసుకుని వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపేవారు. గత 15 రోజుల క్రితం ఎవరూ లేని సమ యంలో మధ్యాహ్నం ఇంట్లోకి చొరబడి దొంగలుచుకుని వెళ్లారు గ్రామంలో పెద్దలు కృష్ణంరాజు దామోదర్ రాజు తెలియ జేశారు. స్థానిక పోలీస్ స్టేషనలో కూడా ఫిర్యాదు చేశారు. ఏమీ ఆచూకీ తెలియకపోవడంతో సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల పండుగ రావాలని శ్యామలమ్మ కోరింది. రాజనాల బండఅర్చకులు విచా రించి వారం రోజులు గడువు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజులూరుగ్రామస్తులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని రైల్వే ఉద్యోగి మృతి

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని రైల్వే స్టేషన్‌కు సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ప్రమాదశాత్తు రైలు ఢీకొని రైల్వే ఉద్యోగి మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, రైల్వే అధికారుల వివరాల మేరకు ఏకోల్లు గ్రామానికి చెందిన బందిలి గురవయ్య (35) రైల్వే ట్రాక్ దాటుతున్న సమయంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహని పంచనామ నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. అనంతరం రైల్వే జీఆర్‌పిఓ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అక్షరాంధ్ర వాలంటీర్లకు శిక్షణ

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని వెలుగు కార్యాలయం నందు శనివారం వల్ల సాక్షరాంధ్ర వాలంటీర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఏపీ కవిత మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమానికి 1850 గుర్తించి 185 మంది వాలంటీర్ల ద్వారా మండలంలో చదువురాని మహిళలకు 100 రోజులు చదువు నేర్పించి పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈరోజు 185 మంది వాలంటీర్లకు గాను 90 మంది వాలంటీర్లకు ఆడల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, వెలుగు డిపార్ట్మెంట్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ సంయుక్తంగా శిక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎం కిరణ్, సిసిలు ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

కోదండరామాలయంలో సహస్ర కలశాభిషేకం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతిలోని శ్రీకోదండరామాలయంలో శనివారం అమావాస్య సందర్భంగా సహస్ర కలశాభిషేకం, హనుమంత వాహనసేవ వైభవంగా జరిగాయి. వైఖానస ఆగమం ప్రకారం వైష్ణవాలయాల్లో పౌర్ణమి, అమావాస్య, శుక్ల ఏకాదశి, కృష్ణ ఏకాదశి, శ్రవణం, పునర్వసు నక్షత్రాలకు చాలా విశిష్టత ఉంటుంది. అమావాస్య నాడైన శనివారం ఉదయం 9 నుండి 10.30 గంటల నడుమ సహస్ర కలశాభిషేకం సేవ వైభవంగా నిర్వహించారు. రూ.500/- చెల్లించి పాల్గొన్న గృహస్తులకు (ఇద్దరు) ఉత్తరీయం, ఒక రవికె, ఒక లడ్డూ, ఒక వడ బహుమానంగా అందజేశారు. కాగా రాత్రి 7 నుంచి 9 గంటల వరకు హనుమంత వాహనసేవ వేడుకగా జరుగనుంది. సర్వాలంకార భూషితులైన శ్రీకోదండరామ స్వామివారు తనకు ఎంతో ప్రీతిపాత్రమైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. రామభక్తుడైన హనుమంత వాహనసేవను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రమేష్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత మన కర్తవ్యం

విశాలాంధ్ర-చంద్రగిరి: పరిసరాల పరిశుభ్రత మన కర్తవ్యం అని పిచ్చి నాయుడు పల్లి టిడిపి బూత్ ఇన్చార్జి కె.హరి అన్నారు. శాసనసభ్యులు పులి వర్తి నాని ఆదేశాల మేరకు చంద్రగిరి మండలం పిచ్చినాయుడుపల్లి పంచాయతీ లో ప్రతి నెల మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హరి తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర విజన్ 2047 ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో హరి ఆధ్వర్యంలో పరిసరాలను గ్రామస్థులతో కలిసి శుభ్రం చేసారు. పరిసరాల పరిశుభ్రత మన ముఖ్య కర్తవ్యం పరిశుభ్రత ద్వారానే మంచి ఆరోగ్యం ఆహ్లాదకరమైన వాతావరణం సాధ్యమవుతుంది అని తెలిపారు. భావితరాలకు మనం ఇచ్చే ఆస్తి పరిశుభ్రమైన వాతావరణం ఒకటేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

క్యాన్సర్ నియంత్రణపై ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎన్సిడి 4.0 క్యాన్సర్ స్క్రీనింగ్ రీ-ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర మెడికల్ కాలేజ్ (స్విమ్స్)లో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణలో వైద్యాధికారులు, గైనకాలజిస్టులు, డెంటల్ సర్జన్లు, సిహెచ్సి నిపుణులు పాల్గొని ప్రతి దశలో క్యాన్సర్ గుర్తింపు, నిర్ధారణ, ప్రోటోకాల్ అమలుపై మరింత అవగాహన పొందారు. శిక్షణ సమయంలో జిల్లా వైద్య అధికారి (డిఎంహెచ్ఓ) డా. బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ, క్యాన్సర్ను ప్రారంభ దశలో గుర్తించడం ద్వారా రోగి జీవనకాలం పెరిగి, జీవన నాణ్యతకు మేలు జరుగుతుందని చెప్పారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ఒక్క ఐచ్ఛికం కాదు, ప్రతి వ్యక్తి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ శిక్షణలో ఎన్సిడి 4.0 ప్రోటోకాల్ అమలు, వైద్యాధికారుల భూమిక, క్యాన్సర్ స్క్రీనింగ్ ప్రాముఖ్యత వంటి అంశాలపై విస్తృతంగా చర్చించి, వైద్య సిబ్బందిని సమర్థవంతంగా మార్గనిర్దేశం చేశారు. కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డా. సునిత శ్రీగిరి, స్విమ్స్ ప్రిన్సిపాల్ డా. జి.రవి ప్రభు, ఎస్వీఆర్ఆర్జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. రాధా, జిఎంహెచ్ సూపరింటెండెంట్ డా. జి.ప్రమీలా దేవి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ శిక్షణ ద్వారా వైద్యుల్లో ప్రజారోగ్య సంబంధిత అవగాహన పెరుగుతుందని, ప్రజలకు మరింత సమర్థవంతమైన వైద్య సేవలు అందించేందుకు వారు సన్నద్ధం అవుతారు అని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని ప్రివెంటివ్ ఆంకాలజీ యూనిట్ ఆధ్వర్యంలో, నోడల్ అధికారులు డా. టి.శివకళ, డా. గురు విజయ్, జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి.రెడ్డి ప్రసాద్, డా. జితేంద్ర సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు.

రావణన్ మిత్ర బృందం ఆధ్వర్యంలో మెగా రక్తదానం

విశాలాంధ్ర - రేణిగుంట: రేణిగుంట బస్టాండ్ కూడలిలో శ్రీ నమో వెంకటేశ్వర ఆటో ఓనర్స్, శ్రీనివాస ఆటో ఓనర్స్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మెగా వైద్య, రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం, సర్పంచ్ నగేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నపిల్లలకు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత పదేళ్లుగా రావణ మిత్ర బృందం ఆధ్వర్యంలో మెగా రక్తదానం, వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేయడం ద్వారా దాతల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని, యువతలో మానవతా విలువలు పెరుగుతాయన్నారు. ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని, తలసేమియా, గర్భిణులు, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారన్నారు. రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, ఏదైనా పునరుత్పత్తి చేసుకోవచ్చు గానీ రక్తాన్ని మాత్రం ఎవరో ఒకరు దానం చేయడం వల్లే పొందవచ్చున్నారు. రక్త దానంపై అపోహలు వీడాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన యువతను ఎమ్మెల్సీ అభినందించారు. ఈ కార్యక్రమంలో విఆర్ రావణన్, ఆనంద్, సదాశివరెడ్డి, ఆకుల సూరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు శాస్త్రీయ అన్వేషణపై అవగాహన అవసరం

విశాలాంధ్ర-పాకాల: విద్యార్థులకు శాస్త్రీయ అన్వేషణ పై అవగాహన అవసరమని మగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఆదికేశవులు తెలిపారు. పాకాల మండలంలోని మొగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం రెండవ జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిజిక్స్ టీచర్ వెంకట సిద్ధులు ఆధ్వర్యంలో రాకెట్ నమూనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు మరియు అంతరిక్ష విజ్ఞాన టాలెంట్ పోటీ పరీక్షను నిర్వహించి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయంలో ఇస్రో శాస్త్రవేత్తల మేధస్సు, కృషి మరియు విజయాలను కొనియాడుతూ ఇలాంటి ప్రత్యేకమైన కార్యక్రమాలను పాఠశాలలో నిర్వహించడం వల్ల విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, పోటీతత్వం, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పై జిజ్ఞాసను కల్పించి, శాస్త్రీయ అన్వేషణపై ఉత్సుకతను కల్పించడానికి వీలవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుల్తాన్, బాబు, రామమూర్తి, ప్రమోదిని, విమలా విక్టోరియా, నీరజ, శైలజ, మోహన్ రావు, హరి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరులో 11 కేజీల గంజాయి పట్టివేత

- ఓ మహిళ అరెస్ట్

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు: పట్టణంలోని హెచ్పీ పెట్రోల్ బంకు వద్ద నగరి మండలం ఓజీకుప్పం గ్రామానికి చెందిన పి.లింగేశ్వరి (47) అనే మహిళను శనివారం సాయంత్రం ఆరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి రూ.66 వేలు విలువ చేసే గంజాయిని స్వాధీనం చేసుకొన్నట్లు ఎస్.ఓబయ్య తెలిపారు. లింగేశ్వరి ఇటీవలే ఒడిన రాష్ట్రానికి వెళ్లి అక్కడ గుర్తు తెలియని వ్యక్తులకు రూ.60 వేలు ఇచ్చి 11 కేజీల ఎండిన గంజాయిని కొనుగోలు చేసిందని తెలిపారు. దానిని ఓ బ్యాగులో ఉంచి ట్రైన్ ద్వారా శనివారం రేణిగుంటలో దిగి, అక్కడ నుంచి బస్సు ద్వారా ప్రయాణించి సాయంత్రం 4 గంటలకు పుత్తూరులో దిగిందన్నారు. అక్కడ నుంచి నగరికి వెళ్లేందుకు పెట్రోల్ బంక్ బస్టాపు వద్ద వేచి ఉండగా ఆమెను స్థానిక తహసీల్దార్ వెంకటేశ్వర్లు సమక్షంలో చేసి రిమాండుకు తరలించామన్నారు.

దోమల నివారణ చేపడుదాం.. ఆరోగ్యాన్ని కాపాడుదాం

ఎంపీడీవో వెంకటరత్నమ్మ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: వాతావరణం మార్పుల వల్ల వస్తున్న అనారోగ్య సమస్యలను నివారించడానికి దోమలను నివారణ చేపడతాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అంటూ ఎంపీడీవో వెంకటరత్నమ్మ అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మూడో శనివారం నిర్వహించాల్సిన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రుతుపవనాల ప్రభావ పరిశుభ్రత అనే కార్యక్రమం పై ర్యాలీ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టాలన్నారు పరిసరాల పరిశుభ్రత, దోమల ద్వారా వ్యాప్తి చెందే జబ్బులు, నీటి ద్వారా వ్యాప్తి చెందే జబ్బులు, పర్యావరణ పరిరక్షణ మరియు యోగ వీటిపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి కూడలిలో మానవహారముగా ఏర్పాటు చేసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర పై ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిహెచ్ వెంకటేశ్వర్లు, వెలుగు సమాఖ్య ఏపిఎం మునెయ్య, అంగన్వాడి సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

విశాలాంధ్ర-రేణిగుంట: కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి కమ్యూనిస్టు పార్టీ కి తీరని లోటు అని రేణిగుంట మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి వైఎస్ మని అన్నారు. ఆయన మృతికి రేణిగుంట మండల సమితి శనివారం రైల్వే స్టేషన్ వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుధాకర్ రెడ్డి మృతి చాలా బాధాకరమని, ఆయన జ్ఞాపకాలు ఎప్పటికి మరువలేమని, రైతుల కోసం, కార్మికుల కోసం పోరాడారని తెలిపారు. మీ ఆశయ సాధనకు మేమంతా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, మల్లీ, మురళి తదితరులు పాల్గొన్నారు.

నీటిని పొదుపుగా వాడుకోండి

గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణ ప్రజలకు తెలియజేయడము ఏమనగా గూడూరు మున్సిపాలిటీనకు నీటి సరఫరాకి సంబంధించి కండలేరు డ్యామ్ వద్ద ఉన్నటువంటి రా-వాటర్ పంపింగ్ స్టేషన్ కు విద్యుత్ సరఫరా చేయు విద్యుత్ ఉపకేంద్రము మరమత్తులు నిమిత్తం పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం వలన జెనరేటర్ సహాయంతో ఒక మోటార్ తో నిళ్ళు పంపింగ్ చేయడం వలన గూడూరు మున్సిపాలిటీ లోని వాటర్ ట్యాంక్ లు పూర్తిగా నిండలేదు .ఆదివారం నీటి సరఫరా తక్కువ మోతాదులో జరుగును. పట్టణ ప్రజలు గమనించి మంచి నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని గూడూరు పురపాలక కమిషనర్ వెంకటేశ్వర్లు పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎస్టీయూ కార్యవర్గ సమావేశాన్ని జయప్రదం చేయండి

-అసోసియేట్ అధ్యక్షులు గుమ్మడి మురళి

విశాలాధ్ర-శ్రీకాళహస్తి: తిరుపతి నగరంలోని ఎస్టీయూ భవన్‌లో ఆదివారం ఉదయం 9 గంటలకు నిర్వహించనున్న ద్వితీయ కార్యవర్గ సమావేశం జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు గుమ్మడి మురళి కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలోని శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బీయన్ కండ్రిగ, కేవీబీపురం, వరదయ్యపాళెం మండలాలకు చెందిన ఎస్టీయూ సభ్యులు ఈ సమావేశానికి తప్పకుండా రావాలని మురళి కోరుకున్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం జిల్లా వైద్యాధికారి బాలకృష్ణ స్వచ్ఛ్ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సిబ్బందితో కలిసి పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముఖ్య వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి, సిబ్బందితో సమీక్షించి ఆరోగ్య కేంద్రంలో వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో సమస్యలను ప్రత్యక్షంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి మాట్లాడుతూ అంటువ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బావిలో పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం బెలుపల్లి పంచాయతీ పరిసరాలలోని వ్యవసాయ పొలం వద్ద గల బావిలో పడి అశ్వత్ (40) అనే వ్యక్తి మృతి చెందడం జరిగినది ఇతను పిచ్చిగుండ్లపల్లికి చెందినవాడిగా గుర్తించడం జరిగి నది. మృతుడు ఈ మధ్య కాలంలో మానసిక ఆందోళనకు గురి అయినట్లు బంధువులు తెలియజేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసు వారు తెలియజేశారు. మృతికి కల కారణాలు తెలియాల్సి ఉన్నది.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-వి.కోట: ఇటీవల వేధిస్తున్న యూరియా కొరత సమస్య పై స్థానిక ఎరువుల దుకాణాలలో తిరుపతి రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ అధికారులు కే.జి.ఎఫ్ రోడ్ లో ఉన్న వినాయక ట్రేడర్స్, మురళీకృష్ణ ట్రేడర్స్, లలో ఎరువులు మరియు యూరియాకి సంబంధించి తనిఖీ చేశారు. తనిఖీలో అన్ని సక్రమంగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. యూరియా కొరత కారణంగా రైతులకు యూరియా సక్రమంగా పంపిణీ చేస్తున్నారు లేదా అంటూ తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కె.వెంకట రవి, మండల వ్యవసాయాధికారి అప్పోజి పాల్గొన్నారు.

1200 ఓటర్లు దాటితే ప్రత్యేక పోలింగ్ కేంద్రం

రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో డిటి వెంకటేశ్వర్

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు నియోజవర్గ పరిధిలో ఎక్కడైనా ఓటర్లు సంఖ్య 1200 దాటితే సపరేట్గా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తిరుపతి జిల్లా సత్యవేడు రెవెన్యూ డిటి వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో కొత్త ఓటర్లు నమోదు, జాబితా వంటి పలు అంశాలపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డిటి వెంకటేశ్వర్ మాట్లాడుతూ పోలింగ్ ఏజెంట్లకు సంబంధించిన జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు సమర్పించాలన్నారు. ప్రతి ఓటరు వారి పోలింగ్ కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరం లోపు ఉండేట్లు చూడాలన్నారు. వయసు 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఎవరైనా ఓటరుగా నమోదు చేయించడానికి తగిన సమాచారం ఇవ్వాలన్నారు. తదనంతరం పలు సమస్యలను రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రస్తావించారు. మల్లవారి పాల్యం తూర్పు పంచాయతీ చెందిన రామచంద్రపురం ఓటర్లు ప్రస్తుతం వరదయ్యపాలెం మండలం తొండూరు పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే పరిస్థితి ఉన్నట్టు పలువురు రాజకీయ పార్టీ ప్రతినిధులు అధికారుల దృష్టికి తెచ్చారు. అందువలన రామచంద్రపురం ఓటర్లకు సమీపంలో ఉన్న చెంగంబాకం గ్రామంలో పోలింగ్ బూత్ను ఏర్పాటు చేసి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి డబుల్ ఎంట్రీ, బోగస్ ఓటర్లు గుర్తించి తొలగించడానికి చర్యలు చేపట్టాలన్నారు. దీంతోపాటు మరణించిన వారిది గుర్తించి ఓటర్ల జాబితా నుంచి తొలగించాలని పలువురు పార్టీ ప్రతినిధులు కోరారు. ఈ సమావేశానికి టిడిపి నాయకులు దిలీప్, దయ, వైఎస్ఆర్సిపి నాయకుడు శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు రఘునాథ, బిజెపి నాయకులు గిరీష్ ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ సురేష్, డేటాఎంట్రీ ఆపరేటర్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

- రెండోవ ఎంఈఓ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టితో సాధన చేపట్టాలని రెండవ మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం కోరారు. మండలంలోని ఆలత్తూరు, సుద్దమెట్ట గిరిజన కాలనీ, పద్మావతి పురం, రెండో మండల విద్యాశాఖ అధికారి ఆవల ముని సుబ్రహ్మణ్యం పాఠశాలలో విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించారు అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాయంత్రం వేళలో పదవ తరగతి ప్రత్యేక తరగతుల పై పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేలా కూటమి ప్రభుత్వం పక్కా ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. పాఠశాల పూర్తయిన తర్వాత సాయంత్రం సమయంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి వెనుకబడిన విద్యార్థులను బలోపేతం చేయడానికి కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు పూడి ధనంజయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

పులివర్తి సుధా రెడ్డిని కలిసిన తెలుగు మహిళలు

విశాలాంధ్ర-పాకాల: పాకాల మండలం తెలుగు దేశం పార్టీకి చెందిన మహిళలు సింగల్ విండో చైర్ పర్సన్ కృష్ణమనేని సావిత్రి ఆధ్వర్యంలో శనివారం చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి, టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డిని శాలువ కప్పి సన్మానించారు. తనకు సింగల్ విండో చైర్ పర్సన్ పదవి రావడానికి కృషిచేసిన పులివర్తి సుధా రెడ్డికి కృష్ణమనేని సావిత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులివర్తి సుధా రెడ్డి మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికలలో చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని గెలుపు కోసం మహిళలు ఎంతో కృషి చేశారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ప్రజలకు, మహిళలకు ఏ సమస్య వచ్చిన ముందుండి, అండగా నిలబడతానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు చాముండేశ్వరి, రాజ్యలక్ష్మి, అరుణ, నందీశ్వరి గీత తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-పుత్తూరు: వర్షాకాలంలో ఇంటి పరిసరాల్లో మీరు నిలవ లేకుండా చూడాలని డాక్టర్ మన్యం నరసింహులు కోరారు. ప్రతినెల మూడవ శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజల సహకారంతో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో స్వచ్ఛంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నెలలో వర్షాకాలం ఆరోగ్య పరిరక్షణ అనే ముఖ్యాంశాన్ని తీసుకొని కార్యక్రమాలు చేయాలని ఆదేశించింది ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు మాట్లాడుతూ మన ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెంది, అనేక వ్యాధులకు కారణం. అవుతాయని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. వర్షాకాలంలో కలరా, డయేరియా, జలుబు, దగ్గు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గున్యా వంటి వ్యాధులు ఎక్కువగా వస్తాయని, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పరిశుభ్రత ఆరోగ్యానికి మూలమని, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలని ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మన్యం నరసింహులు తెలిపారు. ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని ప్రిన్సిపాల్ అన్నారు కళాశాల ఎన్ఎస్ఎస్ మరియు యూత్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు నీటు నిల్వ నీరు నిలవ లేకుండా కాలువలు తీసి పేరుకుపోయిన పూడికను, చెత్తను తొలగించారు. అలాగే పిచ్చి మొక్కలను, చెత్తను తొలగించి పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ కే. శ్రీనివాసులు, వి. బాబురావు, యూత్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు డాక్టర్ ఎం. షర్మిల మరియు డాక్టర్ వి.వాసవి, డాక్టర్ జి.గంగయ్య తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి సమాజానికి సేవ చేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులు చిన్న తనము నుండే సేవా భావాన్ని పెంపొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరాలని జిల్లా కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు కోరారు. ఆర్పీ బివిస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకాళహస్తిలో ఇప్పటి వరకు 32 మంది తృతీయ సోపాన్, 12 మంది రాజ్యపురస్కార్ అవార్డులు పొందనట్లు తెలిపారు. ముందుగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య మాట్లాడుతూ చదువుతో పాటు సేవాభావాన్ని అలవరచుకోవాలని కోరారు. స్కౌట్స్ మాస్టర్ ఎస్.కె.అజారుద్దీన్, కె.మహేంద్ర, ఉపాధ్యాయులు మణి విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరడం వల్ల కాలిగే ఉపయోగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా 60 మంది విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ చేరేందుకు ముందుకు వచ్చారు.

జీలుగ, నవధ్యానాలు పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలం, ఇలగనూరు పంచాయతీ సచివాలయంలో శనివారం రైతులకు 50 శాతం సబ్సిడీతో జీలగులు నవధాన్యాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా గాలి మురళి నాయుడు మాట్లాడుతూ ఇది రైతుల ప్రభుత్వం అని అన్నారు. గతంలో మాజీ మంత్రి గోపాలకృష్ణారెడ్డి హయాంలో ఎన్నో వరి కోత మిషన్లు, రైతు రథాలు, టార్ బాలిన్ పట్టలు, నాగేళ్లు, స్ప్రేయర్లు, ఎన్నో పనిముట్లు తొట్టంబేడు మండలంలో సబ్సిడీతో అధికంగా ఇచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్యే శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి రాష్ట్రంలోనే 9 డ్రోన్లు తొట్టంబేడు మండలానికి ఇచ్చిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. దేవిధంగా వ్యవసాయ అధికారులు కూడా ఎప్పటికప్పుడు మండలంలో రైతులకు అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు. అదేవిధంగా రైతులకు ఎరువులు, యూరియా కొరత ఎక్కువగా ఉన్నందున దానిని కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇలగనూరు మాజీ సర్పంచ్ మధు నాయుడు, వ్యవసాయ సహాయ అధికారులు పవన్, వినయ్ తుల్లా, రైతులు నాగూరు, కుమారస్వామి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సురవరం సుధాకర్ రెడ్డి మరణం తీరని లోటు

-ఎన్.రాజారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత కమ్యూనిస్టు పార్టీ పూర్వ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరని లోటని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎన్.రాజారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి సీపీఐ ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నప్పుడు తాను ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా మూడేళ్ల పాటు ఆయన మార్గదర్శకంలో పనిచేశానని ఈ సందర్భంగా రాజారెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆయన నాయకులు, కార్యకర్తలపై ఎలాంటి కోపం ప్రదర్శించకుండా ప్రతి నిత్యం నవ్వుతూనే పలకరించే వారన్నారు. సురవరం ఉపన్యాసం తెలుగులో సామాన్య ప్రజలకు కూడా అర్థం అయ్యే రీతిలో అనర్గలంగా ఉపన్యసించే వారన్నారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయాలపై పట్టు కలిగి ఉండేవారన్నారు. సీపీఐలో అత్యున్నత స్థాయి నాయకుడిగా పనిచేసిన తెలుగు వ్యక్తుల్లో సురవరం సుధాకర్ రెడ్డి ఒక్కరన్నారు. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పార్లమెంటులో ఓడిపోయినప్పుడు ఆయన ఓటు చాలా కీలకంగా పనిచేసిందన్నారు. సురవరం వంటి గొప్ప నేత మృతి చెందడం పార్టీకి, సమాజానికి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు రాజారెడ్డి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

శేషాచలం హిల్ వ్యూ ప్లాట్లు నిషేధిత జాబితా నుండి తొలగింపు

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుపతి అర్బన్ మండలం, చెన్నయ్యగుంట గ్రామంలోని సర్వే నంబర్ 194/6ఎ లో ఉన్న శేషాచలం హిల్ వ్యూ తుడా లేఅవుట్ ఫేజ్-2లోని 57 ప్లాట్లు నిషేధిత ఆస్తుల జాబితా నుండి తొలగించడంపై జిల్లా కలెక్టర్ శ్రీ వెంకటేశ్వర్ ఐఏఎస్ కీలక చర్య చేపట్టారు. దీని ద్వారా స్థానిక లబ్ధిదారులకు 10 ఏళ్లుగా భరించడం కష్టమైన సమస్యలకు శాంతి సాధించబడింది. ఈ అభివృద్ధికి ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ యం. మోహన్ రావు, సెక్రటరీ రామశర్మ తదితరులు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ను కలిసి కృతజ్ఞతల ప్రకటించారు. ఈ పరిష్కారం స్థానికర కోసం పెద్ద ఊరటగా నిలిచింది. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తీసుకున్న సక్రమ చర్యలకు, శేషాచలం హిల్ వ్యూ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వర్షాకాలంలో వ్యాధులు ప్రబల కుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు శనివారం పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర ప్రదేశ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయకుమార్ మాట్లాడుతూ... ప్రజలు దోమల బారిన పడకుండా ఆరోగ్యం గా ఉండాలంటే పరిశుభ్రత అవసరం అన్నారు. మురికి కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు తీయాలన్నారు. ఇతర వస్తువులు వేయకూడదన్నారు. అలా చేస్తే మురికి నీళ్ల పోకుండా దోమల చేరే అవకాశం ఉందన్నారు. దోమల ద్వారా మనం అనారోగ్యం పాలవుతామన్నారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా మురికి కాలువలో నీళ్ల సజావుగా వెళ్లేటట్టు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనరు భవానీప్రసాద్, పురపాలక అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర-సూళ్లూరు పేట: స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా సూళ్లూరు పేట పురపాలక సంఘం పరిధిలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సూళ్లూరు పేట పురపాలక సంఘం పరిధిలో గల అన్ని వార్డులలో గల మురికి కాలువలు యందు ఆయిల్ బాల్స్ వేసి మలాథియన్ స్ప్రేయింగ్ చేయించుట జరిగినది. పట్టణ వీధుల యందు వద్ద ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగముగా స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో, షార్ రోడ్డు సూళ్లూరుపేట నందు విద్యార్థులుచే ప్రతిజ్ఞ చేయించారు మరియు సూళ్లూరుపేట పురపాలక సంఘం కమిషనర్ కె.చిన్నయ్య, ఈ కార్యక్రమమును ఉద్దేశించి వర్షాకాలం నందు తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు పరిసరాల పరిశుభ్రత గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, వార్డు ఎన్విరాన్మెంట్ అండ్ శానిటేషన్ సెక్రటరీలు, మున్సిపల్ సిబ్బంది, శానిటరీ మేస్త్రీలు మరియు మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

బీసీ సంఘ నేతకు నివాళి

విశాలాంధ్ర-ఏర్పేడు: మండలంలోని.పాత వీరాపురంలో శని వారం మరణించిన గ్రామ పెద్ద, బీసీ సంఘ నేత రెడ్డివారి సుబ్బారెడ్డికి ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి నివాళులు అర్పించారు. రెడ్డివారి సుబ్బారెడ్డి భౌతిక కాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఏర్పేడు మండల వైసీపీ ఉపాధ్యక్షులు మునికృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నంరెడ్డి, పాతగుంట గురవారెడ్డి, రెడ్డివారి మోహన్ రెడ్డి, జయశంకర్ రెడ్డి, తొండమనాడు వెంకటముని రెడ్డి, పి. శంకర్ రెడ్డి పి.రవి రెడ్డప్ప రెడ్డి, మునస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హంద్రీనీవా పైపులైను వాల్వు నుండి నీటి వృధా..

ముదిమడుగు చెరువుకు వెళుతున్న నీరు

విశాలాంధ్ర-వి.కోట: శనివారం మండలానికి హంద్రీనీవా కాల్వ ద్వార నీరు వచ్చాయి. స్థానిక మోట్లపల్లి వద్ద నున్న పంప్ హౌస్ నుండి మండలం మీదుగా నీటిని కుప్పంకు విడుదల చేశారు అయితే మండల కేంద్రంలోని ముదిమడుగు సమీపంలో వాల్వు లీక్ కావడంతో నీరు పైకి ఎగ చిమ్ముతూ వృధాగా వెళుతుంది. సమీపంలోనే ముదిమడుగు చెరువు ఉండటంతో నీరు చెరువు లోకి చేరుతోంది.

ఇసుక అక్రమ రవాణా.. డ్రైవర్ అరెస్ట్

విశాలాంధ్ర-గుడిపాల: ఇసుక అక్రమ రవాణాపై అధికారులు చెరుపు కట్టారు. ఈ రోజు తెల్లవారు జామున సుమారు 2 గంటల సమయంలో, యన్. ఆర్ పేట ప్రాంతంలోని ఇసుక రిచ్ నుండి తమిళనాడుకు ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని అందిన సమాచారంపై పోలీసులు దాడి చేశారు. సి.యం కొత్త ఇళ్ల సమీపంలో తన సిబ్బందితో కలసి దాడి చేసిన అధికారులు, ఇసుకతో నిండిన ఒక టిప్పర్‌ను అడ్డగించి డ్రైవర్ శరవణను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో డ్రైవర్ తెలిపిన వివరాల ప్రకారం టిప్పర్ యజమాని శేఖర్, అలాగే నారగల్లు గ్రామానికి చెందిన రూప్‌కుమార్ అక్రమంగా ఇసుకను డంప్ చేసి రవాణాకు టిప్పర్లకు లోడింగ్ చేస్తున్నారని బయటపడింది. ఈ ఘటనపై వారిద్దరిపై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జానపద కళాకారులకు సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: ఎం.బలరామ రెడ్డి మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో తాతయ్యగుంట గంగమ్మ గుడిలో పంబ కళాకారులకు సన్మానం జరిగింది. ఎస్వీయూ టీచర్స్ అసోసియేషన్ పూర్వ అధ్యక్షులు ఆచార్య పుట్టా మునిరత్నం రెడ్డి సన్మానంతరం మాట్లాడుతూ భారతీయ సంస్కృతికి జానపద విజ్ఞానం పట్టుగొమ్మ అన్నారు. జానపద సాహిత్యం, సంగీతం, నృత్యం నుండి నేటి శిష్ట సాహిత్యం, కళలు ఆవిర్భవించాయన్నారు. ఎ.పి. తెలుగు అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ తిరుపతి గంగమ్మకు వందల సంవత్సరాల నుండి పంబల వాయిస్తూ, గంగమ్మ కథను పాడే పంబల వాద్యగాళ్ళ కుటుంబానికి చెందిన మోహన్, కిరణ్ కుమార్లు అభినందనీయులన్నారు. ప్రపంచ జానపద విజ్ఞాన దినోత్సవం సందర్భంగా ఈ పంబ కళాకారులను సన్మానించడం మన బాధ్యతన్నారు. ఎం. బలరామరెడ్డి మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు ఎస్వీయూ పూర్వ వైస్-ఛాన్సలర్ ఆచార్య పి. జయ-సంవత్సరం ఇదేరోజు జానపద కళాకారులను సన్మానిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఏ జై కుమార్ ఎస్ హరీష్ డాక్టర్ కోదూరు జయప్రకాష్ పాల్గొన్నారు.

కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి సిపిఐ పార్టీకి తీరని లోటు

విశాలాంధ్ర-పుత్తూరు: కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతి చెందటం భారత కమ్యూనిస్టు పార్టీకి సిపిఐ పార్టీకి తీరని లోటు. ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ కార్యదర్శిగా సిపిఐ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా రెండుసార్లు పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై, ప్రజా సమస్యలపైన ఉద్యోగ కార్మికుల సమస్యల పైన పోరా టం చేసిన పోరాటయోధుడు ఉద్యమాల ఉద్యమాల సూర్యుడు ఆశాజ్యోతి కార్మిక వర్గ సమస్యలను పార్లమెంటు సాక్షిగా లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ప్రభుత్వాలు ఆచరణలో పెట్టిన అంశాలు ఒక ధ్రువతార కోల్పోవడం చాలా బాధాకరం ఈరోజు నగిరి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణించడం భారతదేశంలో ఒక గొప్ప పోరాట యోధుడిని కోల్పోవడం జరిగింది, అంబేద్కర్ స్టాచ్ దగ్గర గానంగా నివాళులర్పించడం జరిగింది. వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి సుధాకర్ రెడ్డి ఆశయాలన్న నగరిలో కూడా ఆయన జ్ఞాపకాలతో ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడు చేస్తానని శ్రద్ధాంజలి ఘటించారు. రెడ్ సెల్యూట్ కామ్రేడ్ సుధాకర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శ వేలన్ సిపిఐ పార్టీ నాయకులు భాష రాజేంద్ర కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

కోలా ఆనంద్‌కు సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన కోలా ఆనంద్ ను శనివారం ఆ పార్టీ నాయ కులు ఘనంగా సన్మానించా రు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి మాట్లాడుతూ బీజేపీలో కలా అనంద్ రాష్ట్ర కార్యవర్గసభ్యులుగా, అధికార ప్రతినిధిగా, కార్యదర్శిగా పనిచేశారన్నారు. ప్రస్తుతం ఉపాధ్యక్షుడిగా నియమించడం సంతోషకరమ న్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులుడ మాదవ్ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిటీపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు బీడీ బాలాజీ, గోపి, రవి అవారి, యతీంద్రరెడ్డి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సి.జానకి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు కోర్టుల ఆవరణ లో సెప్టెంబర్ 13వ తేదీ జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్య లో రాజీకి లోబడిన క్రిమినల్ కేసులను అన్ని రకాల సివిల్ కేసులను పరిష్కరించాలని పుత్తూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సి. జానకి పోలీస్ అధికారులతో శనివారం జరిగిన సమావేశంలో సూచించారు. రాజీ మార్గములో కేసులు పరిష్కరించుకోవడం వల్ల సమయం, ధనము ఆదా అవుతుందన్నారు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు దాని పై అప్పీలు ఉండదన్నారు. ఈ సమావేశంలో పుత్తూరు అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.రమ్య సాయి, పుత్తూరు సిఐ కె ఆర్ శేఖర్ రెడ్డి, కోర్ట్ కాన్స్టేబుల్స్ పాల్గొన్నారు.

వరసిద్ది వినాయక స్వామిని దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర-పూతలపట్టు: శ్రీ వరసిద్ది వినాయక స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు స్వామివారిని దర్శించుకున్నారు. వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని ఆలయ ఏఈఓ రవీంద్రబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, సూపరింట్ వాసు, సీ.ఐ శ్రీధర్ నాయుడు, ఎస్సై నరసింహులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ చిట్టిబాబు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని చవటగుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నెలను రుతుకాల స్వచ్ఛత మరియు ఆరోగ్య భద్రత దిశగా నడపడం అయినదన్నారు. ఇందులో భాగంగా చేతులు శుభ్రత, పొడి బట్టలు వినియోగం, పరిసరాల పరిశుభ్రత మరియు ఋతు కాల ఆహారపు అలవాట్లను తీసుకోవాల్సిన జాగ్రత్తలు కళాశాల ప్రిన్సిపాల్ బి.అన్నపూర్ణ శారద వివరించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి. మంగళ గౌరీ, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి.వెంకటేష్ మరియు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీప్రసన్నలత పాల్గొన్నారు.

నా మామ ఆచూకి తెలపండి

విశాలాంధ్ర - చంద్రగిరి: నా మామ అందె వెంకటరామయ్య (84) ఆచూకీ తెలపండి అంటూ కోడలు పూర్ణిమ శనివారం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లి పంచాయతీ నాగయ్య గారి పల్లి సమీపంలో గల ఆంజనేయపురం గ్రామ నివాసి వెంకటరామయ్యకు 7 సం.ల క్రితం భార్య చనిపోగా అప్పటినుండి వెంకటరామయ్య మానసకస్థితి సరిలేకుండా తరచూ ఇంటి నుండి వెళ్లిపోయి తిరిగి వచ్చేవాడని కోడలు పోలీసు ఫిర్యాదు లో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే నా మామ 17.08.25 వ తేదీ ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయాడని మేము చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదంటూ ఆమె పోలీసులను ఆశ్రయించింది. ఆచూకీ తెలిసినవారు కింద సెల్ నెంబర్లకు సమాచారం అందించి ఆదుకోవాలని కోరారు. ఎస్.ఐ అనిత నం.63050 14261, ఏఎస్ఐ పురుషోత్తం ఆచారి నం.93478 95023, కుమారుడు రమేష్ నం.78927 54686. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



విశాలాంధ్ర-గూడూరు: ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మురుగునీరు నిల్వ లేకుండా చూడాలని వర్షాకాలంలో విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని గూడూరు పురపాలక సంఘ కమిషనర్ వెంకటేశ్వర్లు సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద పురపాలక సంఘ ఆధ్వర్యంలో మున్సిపల్, మెప్మా సిబ్బందికీ ప్రజలకు వర్షాకాల పరిశుభ్రతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పీఎం సూర్య ఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

సూపరింటెండెంట్ ఇంజనీర్ బి సురేంద్రనాయుడు వెల్లడి

విశాలాంధ్ర-పుత్తూరు: ప్రతి ఒక్కరు పీఎం సూర్య ఘర్ రూఫ్ టాప్ పథకాన్ని వినియోగించు కోవాలని విద్యుత్ శాఖ సూపర్ ఇంటెండెంట్ ఇంజనీర్ బి.సురేంద్రనాయుడు సూచించారు. ఈ పథకం ద్వారా విద్యుత్ బిల్లుల్లో గణనీయమైన ఆదా సాధ్యమని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వగ్రామం నారావారిపల్లి, కందులవారి పలికి, భీమవరం, రంగంపేట గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టువిజయవంతమైందని పేర్కొన్నారు. 40 రోజుల్లో 1,600 ఇళ్లకు కనెక్షన్లు ఇచ్చినట్లు తెలిపారు. దీనికి జాతీయ స్థాయిలో అవార్డు లభించిందని, సెప్టెంబర్ 20న ఢిల్లీలో అవార్డు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఖర్చు వివరాలు: రెండు యూనిట్లకు రూ.30,000 చొప్పున, మూడో యూనిట్‌కు రూ.18,000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. పథకం మొత్తం విలువ రూ.1.50 లక్షలు కాగా, వినియోగదారులకు రూ.70,000 వరకు సబ్సిడీ లభిస్తుంది. ఈ పథకం ద్వారా రోజుకు 4 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి, నెలవారీ బిల్లుల్లో తగ్గుదల, అలాగే జీరో పెట్టుబడితో బ్యాంకుల రుణ సౌకర్యం ఉంటుందని వెల్లడించారు. విద్యుత్ సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, 250 ఫీడర్లలో మరమ్మతులు పూర్తయ్యాయని, మరో 120లో పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించాలని సూచించారు. భద్రత సూచనలు: వినాయక చవితి వేడుకల సమయంలో విద్యుత్ వైర్లను ఇష్టారాజ్యంగా వాడరాదని హెచ్చరిక. కేబుల్ ఆపరేటర్లు స్తంభాలకు వైర్లు కట్టరాదని సూచన. ఉల్లంఘనకారులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ. దేవ ఆశీర్వాదం, ఏ.ఈ. జైసాయి, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సమైక్యల పటిష్టతోనే మహిళల ఆర్థిక అభివృద్ధి

డిఆర్‌డిఏ పిడి టియన్ శోభన్ బాబు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని తన పల్లి, తిరుచానూరు గ్రామ సమాఖ్యల సర్వసభ్య సమావేశము లకు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా సంఘం సభ్యులతో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం ఆర్థిక సంవత్సరంలో జరిగిన ఆర్థిక లావాదేవీలు ఆడిట్ పై అవగాహన కలిగి ఉండాలి. నగదు లావాదేవీలు నిర్వహించకుండా డిజిటల్ లావాదేవీలు మాత్రమే నిర్వహించాలి. ఈ విధంగా చేయటం వలన ఆర్థిక ఒకటవకులను అరికట్టవచ్చును. ఆన్లైన్ యాప్ ల మోసాలకు గురికాకుండా ఆర్థిక అక్షరాసతపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి కుటుంబంలో ప్రతి మహిళ వ్యాపారవేత్తగా/ పారిశ్రామివేతగా ఎదగడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిఎంఈజీపి, పీఎంఎఫ్ఎంఈ, ముద్ర, ఎంఎస్ఎంఈ,ఎస్ఎంఈ పథకాలు ద్వారా వ్యక్తిగత రుణాలు మంజూరు చేయడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నారు. ఆసక్తి ఉన్న మహిళలు ఋణాలు పొంది ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం నాగేశ్వరరావు, సీసీలు రమేష్, సుజాత, సంఘమిత్రలు, మహిళలు పాల్గొన్నారు.

రెండు ఉద్యోగాలకు ఎంపికైన సోమశేఖర్.. పలువురు అభినందనలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటి నగరం పాత సంత వీధి వీధిలో నివసిస్తున్న శ్రీనివాసులు, శ్రీదేవి ఏకైక కుమారుడు సురగాని సోమశేఖర్ గౌడ్ డీఎస్సీలో ఉపాధ్యాయుడిగా 86 మార్కులతో ఎంపికకావడం, అదేవిధంగా పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక అవడం వారి కుటుంబంలో ఎంతో సంతోషాన్నిచ్చింది. నిరుపేద కుటుంబంలో పుట్టి రెండు ఉద్యోగాలకి సెలెక్ట్ కావడం పలువురు అభినందించారు. సోమశేఖర్ తండ్రి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో టిటిడి సెక్యూరిటీగా పనిచేస్తున్నారు. సోమశేఖర్ తాత నారాయణస్వామి ఇరిగేషన్ కార్యాలయంలో పని చేసి రిటైర్డ్ అయ్యారు. చుట్టుపక్కల వారు వచ్చి సోమశేఖర్ని అభినందించారు. అదేవిధంగా ముస్లిం కాలనీలో అన్న తమ్ముళ్లు మహమ్మద్ రఫీ, సిద్దిక్ అత్యుత్తమ ర్యాంకులతో టీచర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు, అదేవిధంగా రాజా వీధిలో నివసించు సతీష్ ఉత్తమ ర్యాంక్ సాధించి టీచర్ ఉద్యోగానికి ఎంపిక పట్ల ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందించారు కార్వేటి నగర్ ఉపాధ్యాయులకు పుట్టిల్లని చెప్పవచ్చు.

మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయం

-బొమ్మయ్యపల్లి సర్పంచ్ గోవిందయ్య

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయం అని బొమ్మయ్య పల్లి సర్పంచ్ అన్నారు. శనివారం మండలం లోని బొమ్మయ్యపల్లి పంచాయతీ పరిధి గ్రామాల్లో రానున్న వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని వీధి దీపాలు అమర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.కాగా రాత్రి వేళలో ఇబ్బంది లేకుండా వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పంచాయతీలో ప్రజ లకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తమ దృష్టికి తెస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పేరూరు చెరువును పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పరిధిలోని పేరూరు చెరువును కాలుష్యం నుంచి కాపాడాలని ఎంపీపీ మూలం చంద్రమోహన్‌రెడ్డి ఇటీవల జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి తీసుకువెళ్లారు. జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు ఆదేశాల మేరకు శనివారం ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు పేరూరు చెరువును సందర్శించారు. చెరువుకు వచ్చే మురుగునీటి కాలువలను పరిశీలించిన తరువాత మురుగు నీరు చెరువులో కలవడం వల్ల స్వచ్ఛమైన వర్షపునీరు కలుషితమయ్యే అవకాశం ఉందని గుర్తించారు. చెరువుకు చేరుతున్న మురుగునీరు ఏ పంచాయతీల నుంచి వస్తుందో గుర్తించిన అధికారులు ఆ నీటిని చెరువుకు రాకుండా అడ్డుకట్ట వేయలేమని గుర్తించి నీటి శుద్ధ యంత్రం ఏర్పాటు ఒక్కటే మార్గమని నిర్ధారించారు. ఆ నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేయడానికి ఖర్చు అధికంగా అవుతుందని, దానికి అవసరమైన నిధులు, స్థలం కేటాయింపులపై చర్చించిన తరువాత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదే విషయాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్‌కు తెలియపరచి తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. చెరువును పరిశీలించిన వారిలో ఆర్‌డబ్ల్యుఎస్ ఇన్‌చార్జి ఎస్ఈ నరేంద్రకుమార్, డీఈ ఉపేంద్రరెడ్డి, ఏ.ఇ హిమంతు చౌదరిలు వున్నారు.

పర్యావరణానికి హాని కలగని విధంగా మట్టి గణేశులను ఉపయోగించాలి

విశాలాంధ్ర-తిరుపతి: జీవకోన లోని విశ్వం హై స్కూల్ విద్యార్థులు వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు వినూత్న కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చిన్నారులు పర్యావరణ హితమైన విధానంలో మట్టి వినాయక విగ్రహాలను తయారు చేయడం, వినాయకుని ఆకారంలో మాస్కులు విద్యార్థులు స్వయంగా తయారుచేసి ధరించడం ద్వారా సృజనాత్మకతను ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణ, సంప్రదాయాల ఆచరణ, సాంస్కృతిక విలువల పరిరక్షణ లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు తమతమ చేతులతో మట్టి గణేశ విగ్రహాలను రూపొందించగా, మరికొందరు వినాయక మాస్కులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా విశ్వం ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ అధినేత డా. ఎన్. విశ్వనాథరెడ్డి విద్యార్థులను అభినందించారు. ఆయన మాట్లాడుతూ, "పర్యావరణానికి హాని కలగని విధంగా మట్టి గణేశులను ఉపయోగించాలి. ఇలాంటి సృజనాత్మక కార్యక్రమాల్లో పాల్గొనే విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

తడి – పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి

- ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రత పాటించాలి

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : ప్రతి ఒక్కరూ బాధ్యతగా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. శనివారం తిరుచానూరు పంచాయతీ పరిధిలోని దామినేడు గ్రామంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక థీమ్‌లతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. చెత్తను ఒకే చోట పేరవేయడం వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ప్రజలు చెత్త వేరు చేసి ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు డ్రైనేజీలు మూసుకుపో వడానికి, దోమల పెరుగుదలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు. మన ఇల్లు మాత్రమే కాదు, పరిసరాలు కూడా శుభ్రంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున త్రాగునీరు పరిశుభ్రంగా వాడుకో వాలని, నీటి తొట్టెలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గ్రామంలోని మురుగు కాలువలు, నీటి తొట్టెలను పరిశీలించారు. అనంతరం పంచాయతీ ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథం ద్వారా గ్రామస్తులు అందించిన చెత్తకు బదులుగా నిత్యావసర సరుకులు, వర్మీ కంపోస్ట్ ఎరువును పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీడీవో రామచంద్ర, జిల్లా పర్యాటక అధికారి జనార్ధన్ రెడ్డి, పంచా యతీ సెక్రటరీ మనీ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- జిల్లా రెవెన్యూ అధికారి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: నేడు తిరుపతి జిల్లాలో జరగనున్న ఏపీపీఎస్సీ - కంప్యూటర్ డిపార్ట్మెంటల్ పరీక్షలు (గ్రామ సర్వేయర్లు), ఆగస్ట్ -2025 నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ జి. నరసింహులు తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరీక్షలు ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 01.00 వరకు, మధ్యాహ్నం 03.00 నుండి సాయంత్రం 06.00 వరకు, రెండు సెషన్లలో పకడ్బందీగా జరగనున్నాయని వెల్లడించారు. ఈ పరీక్షల కోసం జిల్లాలో మొత్తం 3 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడినట్లు తెలిపారు. వీటికి 1450 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షా సంబంధిత పర్యవేక్షణ కోసం ఒక డిప్యూటీ తాసిల్దార్ లైజన్ అధికారిగా వ్యవహరిస్తారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవని జిల్లా రెవెన్యూ అధికారి స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద తగిన బందోబస్తు, విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు, త్రాగు నీరు, శౌచాలయాలు వంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి ఆర్టీసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

వర్షాకాలం.. శుభ్రతతోనే వ్యాధులు దూరం

మేయర్ ఎస్.అముద

విశాలాంధ్ర-చిత్తూరు: వర్షాకాలంలో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతతోనే వ్యాధుల బారిన పడకుండా ఉండగలమని మేయర్ ఎస్ అముద చెప్పారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం చిత్తూరు నగరపాలక పరిధిలో మాన్ సూన్ హైజిన్ అంశంపై ప్రత్యేక అవగాహన, ర్యాలీ, దోమల నియంత్రణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఇన్చార్జి కమిషనర్ వెంకటరామిరెడ్డి, సహాయ కమిషనర్ ఎ ప్రసాద్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా.పి.లోకేష్ పాల్గొన్నారు. లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మేయర్ మాట్లాడారు. వర్షాల నేపథ్యంలో నగరంలో ఎక్కడా నీటి నిల్వలు లేకుండా ఎప్పటి కప్పుడు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజల సైతం నివాస ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. చామంతిపురంలో అవగాహన ర్యాలీ, దోమల నియంత్రణ చర్యలు నిర్వహించారు. కర పత్రాలు పంపిణీ చేశారు. నగరపాలక పరిధిలోని అన్ని వార్డుల్లోనూ అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలో నిర్వహించి, దోమల నియంత్రణకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇందు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

వినాయక సాగర్‌లో సమస్యలు పరిష్కరించండి

తిరుపతి నగరపాలక సంస్థ అధికారులకు కాంగ్రెస్ పార్టీ హెచ్చరిక

రెండు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తాం : నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ హామీ

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి వినాయక సాగర్లో సమస్యలు తిష్టవేసి ఉన్నాయని వాటి పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని లేకుంటే తాము ఆందోళనకు దిగుతామని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు నగరపాలక సంస్థ అధికారులకు స్పష్టం చేశారు. శనివారం తిరుపతి నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు, పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో వినాయక చవితి సంబరాలను ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. దీంతో పాటుగా వినాయక సాగర్ చెరువు అపరిశుభ్రంగా ఉన్న కారణంగా విపరీతమైన దుర్గంధం వ్యాపిస్తోందని తెలిపారు. ఇక్కడి పార్కుకు ఉదయం, సాయంత్రం వాకింగ్కు వచ్చే ప్రజలు చెరువు పరిసర ప్రాంతాల్లో నిలబడలేకపోతున్నారని తెలిపారు. పిల్లలు ఆడుకునే ప్రాంతాల్లో పెద్దలు వాకింగ్ చేసే ప్రాంతాల్లో దట్టమైన పొదలు ఉన్న కారణంగా విషపురుగులు సంచారం ఎక్కువైందని ఈ ప్రాంతంలో పెరిగిన పొదలను తొలగించాలని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నేతలు అందించిన వినతి పత్రాన్ని పరిశీలించిన నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, డి సి సి ప్రధాన కార్యదర్శి కళంధర్, చంద్రగిరి నియోజకవర్గ సమన్వ యకర్త ఐరాల లోకేష్, జిల్లా ఎస్టి విభాగం అధ్యక్షుడు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శులు తలారి గోపీచంద్, కృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు గొడుగుచింతల గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ తవన్ కళ్యాణ్, కేకేసి తిరుపతి అధ్యక్షులు దాసరి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆదేశాల మేరకు, తిరుపతి జిల్లా కలెక్టరు వారి ఆధ్వర్యంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహణలో అమరావతి ఛాంపియన్షిప్ కప్ రాష్ట్రస్థాయి టోర్నమెంట్ ఆగస్టు 24 నుండి 26, వరకు తిరుపతిలో జరగనుంది. ఈ రాష్ట్ర స్థాయి పోటీలకు రాష్ట్ర క్రీడా మంత్రి ఈ నెల 24వ తేదీ ఉదయం 10 గంటలకు ఎస్వి యూనివర్సిటీ స్టేడియంలో ప్రారంభోత్సవం నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని జోనల్ స్థాయి పోటీలలో అర్హత సాధించిన 1132 మంది క్రీడాకారులు ఆర్చరీ, అథ్లెటిక్స్, బాడ్మింటన్, బాస్కెట్బాల్, బాక్సింగ్, హాకీ, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్లిఫ్టింగ్ మొత్తం 10 క్రీడలలో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. వీరితో పాటు సుమారు 850 మంది స్పోర్ట్స్ మరియు ఇతర శాఖల సిబ్బంది పాల్గొననున్నారు. క్రీడాకారులందరికీ వసతి, భోజన సదుపాయాలు, జోనల్ స్థాయి ప్లేయింగ్ కిట్‌లు అందజేయబడనున్నాయి. విజేతలకు ప్రైజ్ మనీ, మెడల్స్, ట్రోఫీలు ఇవ్వబడతాయి. జిల్లా కలెక్టర్ సౌజన్యంతో, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ఇతర శాఖల సహకారంతో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. తిరుపతి వంటి ఆధ్యాత్మిక నగరంలో ఇంతటి రాష్ట్ర స్థాయి క్రీడా మహోత్సవం జరగడం జిల్లావాసులకే గర్వకారణమని అధికారులు ప్రకటనలో తెలిపారు.

ప్రశాంత వాతావరణంలో..

చవితి ఉత్సవాలు నిర్వహించాలి

- చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు

విశాలాంధ్ర - చిత్తూరు: ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించుకోవాలని చిత్తూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం.శ్రీనివాసులు తెలిపారు. శనివారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో వినాయక చవితి ఉత్సవాల నిర్వహణ పై పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించ ుకోవాలని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. అలాగే ఈ ఉత్సవాలను అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసే ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా సజావుగా జరిగేలా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమర్జనం కట్టమంచి చెరువు నందు మాత్రమే చేయవలసి ఉంటుందని, చెరువు వద్ద సరిపడా బారికేట్లు, ఫోకస్ లైట్లు ఏర్పాటు చేయాల్సినదిగా, భక్తులకు త్రాగు నీరు సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెద్ద క్రేన్లను ఏర్పాటు చేయాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలందరూ ఎంతో సంతోషముగా వినాయక చవితి జరుపుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గత సంవత్సరం వినాయకుని ఉత్సవాలు ప్రశాంతంగా జరిగిందని, అలాగే ఈసారి కూడా ఏ చిన్న సంఘటన కూడా జరగకుండా ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. నిమజ్జనం మార్గంలో కరెంట్ వైర్లు కేబుల్ వైర్లు అడ్డు రాకుండా ఏపీ ఎస్ పిడి సి ఎల్ అధికారులను చర్యలు తీసుకోవాలన్నారు. వినాయకుని ఉత్సవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయాల్సిన ఏర్పాట్లు నిమజ్జనం సందర్భంగా మూడవ రోజు, ఐదవరోజు, తొమ్మిదవ రోజు, 11వ రోజులలో విగ్రహాలను వీటిలో నిమజ్జనం చేసేటప్పుడు పాటించాల్సిన భద్రతా చర్యలు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో, గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో వన్ టౌన్ సిఐ మహేశ్వర్, టూ టౌన్ సిఐ నెట్టి కంటయ్య, అడిషనల్ డీఎంఅండ్ హెచ్ ఓ వెంకట ప్రసాద్, అగ్నిమాపక శాఖ అధికారి కరుణాకరణ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారి రూపశ్రీ, ఏపీ ఎస్పీడీసీఎల్ డిప్యూటీ ఈఈ ఏవి ఎస్ ఎస్ ప్రసాద్, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ లోకేష్, పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులు రామభద్ర, హరి, జయచంద్ర, తోటపాల్యం వెంకటేష్, సునీల్, గోకుల్ యాదవ్, మధు, చైత్రేష్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర -తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి వై. లక్ష్మణ రావు దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద సూపరింటెండెంట్ రమేష్ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయాధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.